

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి


శుక్రవారం | 25 | ఏప్రిల్ | 2025| పేజీ : 4


## జిల్లా న్యాయమూర్తిని కలిసిన ఎస్పి



**సూర్యాపేట, ఏప్రిల్ 24 (మనం ప్రతినిధి):** జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టిన లక్ష్మీశారద ని గురువారం కోర్టు సముదాయం నందు జిల్లా ఎస్పీ నర్సింహమర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం జిల్లాలో నేరాల నమోదు, దర్యాప్తు, కోర్టు క్యాలండర్ నంబర్, కేసు ట్రైయల్స్, లోక్ అదాలత్ నిర్వహణ, కేసుల్లో నేరస్తులకు శిక్షల అమలు మొదలగు అంశాల గురించి చర్చించారు. కోర్టు అధికారులు పోలీసు సమన్వయంతో పని చేసి త్వరితగతిన కేసుల పరిష్కారం చూపాలని జడ్జి అన్నారు.

# నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు




- ఐఎంఏ పక్షాన గుర్తింపు లేని వైద్యశాలను తరిమికొడతాం
- జిల్లా కేంద్రంలో పలు హాస్పిటల్ స్కానింగ్ సెంటర్ ల తనిఖీలు
- ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ వినతిపత్రం అందజేత

తెలంగాణ వైద్య విధాన మండలి సభ్యులు అదేవిధంగా జిల్లా ఐఎంఏ సభ్యులతో కలిసి గురువారం పట్టణంలోని హాలో ఆస్పత్రులను స్కానింగ్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సాయి గణేష్ శ్రీకృష్ణ శ్రీ సూర్య వైద్యశాలలతో పాటు యాపిల్ స్కానింగ్ సెంటర్ ను సభ్యులు ఆసుపత్రుల నిర్వహణకు సంబంధించి నిబంధనలకు అనుగుణంగా పలు పత్రాలను పరిశీలించారు. అదేవిధంగా స్థానిక యాపిల్ స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేయగా. నిబంధనలకు విరుద్ధంగా స్కానింగ్ సెంటర్ నిర్వహణ చేసినట్టు తేలిందని వీటికి సంబంధించిన పూర్తిస్థాయి నివేదికను తయారుచేసి చర్యలు తీసుకుంటామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

**సూర్యపేట, మనం ప్రతినిధి**

3 లో




2 లో

**సూర్యపేట, మనం ప్రతినిధి**

# సైబర్ నేరాల నియంత్రణపై సమీక్ష

# రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొని రావాలి

## మిల్లర్లు ధాన్యం వెంటనే దిగుమతి చేసుకోవాలి

## అదనపు కలెక్టర్ పి. రాంబాబు

2 లో



- జాజిరెడ్డిగూడెం, మనం న్యూస్

# సైబర్ నేరాల నియంత్రణపై సమీక్ష

**మొదటిపేజీ తరువాయి...**

సైబర్ నేరాల నివారణ, సైబర్ నేరాల కేసుల దర్యాప్తు కు సంభందించి గురువారం జిల్లా పోలీసు కార్యాలయం నందు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ అధనపు ఎస్పి నాగేశ్వరరావు తో కలిసి జిల్లా ఎస్పీ నర్సింహ జిల్లాలో పని చేస్తున్న 23 బ్యాంక్ సంస్థల కంట్రోలర్స్, రీజినల్ మేనేజర్ లు, ఆర్బిఐ.కౌన్సిలర్ లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బ్యాంక్ లలో సెక్యూరిటీ, ఏటీఎం. ల నిర్వహణ, థర్డ్ పార్టీ అగ్రిమెంట్, ఎ టీఎం సెంటర్స్ లలో ఆలారం సిస్టమ్, బ్యాంక్ లకు నగదు తరలింపు, అనుమానస్పద నగదు బదిలీ, బ్యాంక్ ఉద్యోగులపై దాడులు మొదలగు అంశాల గురించి చర్చించి పోలీసు తరపున ఎస్పి గారు సలహాలు సూచనలు చేసినారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ప్రతి రోజూ పెరుగుతున్నాయి, సైబర్ మోసాల నివారణ కు సంభందించి ప్రజలకు అవగాహన కల్పించడంలో పోలీసు తో కలిసి బ్యాంక్ ఉద్యోగులు కృషి చేయాలని అన్నారు. కేసుల దర్యాప్తు సంభందించి పోలీసు ఇన్వెస్టిగేషన్ అధికారులకు సహకరించాలి, డాక్యుమెంటేషన్ సేకరణ, అనుమానస్పద బ్యాంక్ ట్రాంజెక్షన్, బ్యాంక్ అకౌంట్ హోల్ చేయడంలో వేగంగా స్పందించాలి, అన్నారు. రకరకాల కేసుల్లో దర్యాప్తు చేసేటప్పుడు నేరస్తుల వివరాలు ఫాస్ట్ ట్యాగ్ ఆధారంగా కేసులు ఛేదించిన సందర్భాలు ఉన్నాయి, ఫాస్ట్ ట్యాగ్ కు బ్యాంక్ అకౌంట్ లు ఆధార్ కార్డ్, పాన్ కార్డ్ లతో అనుసందానం అయి ఉంటాయి ఈ వివరాలు బ్యాంకులో నిక్షిప్తమై ఉంటాయి కావున కేసు ఇన్వెస్టిగేషన్ అధికారికి కోరితే వివరాలు అందించడంలో బ్యాంక్ అధికారులు త్వరగా స్పందించాలి అని కోరారు. పెద్ద మొత్తంలో నగదు బదిలీ అయినా, అకౌంట్ లలో అనుమానస్పదంగా డబ్బు బదిలీలు జరిగినా, క్రికెట్ సీజన్స్ లలో అనుమానాస్పదంగా బదిలీలు, కృప్టో మోసాలు, లోన్ యాప్ మోసాలు లాంటివి పోలీసు లకు సమాచారం ఇవ్వాలి అన్నారు. సైబర్ నేరాలు జాతీయ భద్రతకు భంగం కలిగిస్తాయి అన్నారు. అఖీకసెంటర్స్ నందు సాంకేతిక భద్రతను బలోపేతం చేసుకోవాలి, బ్యాంక్ లకు ప్రత్యక్ష నగదు రవాణా చేసేటప్పుడు స్థానిక పోలీసులకు సమాచారం ఇస్తే రక్షణ కల్పిస్తారు అన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి అన్నారు. బ్యాంక్ లలో, అఖీకలలో ఇఖీగలు ఏర్పాటు చేయాలి, అలాగే కమ్యూనిటీ కార్యక్రమంలో బాగంగా సమాజంలో ఇఖీగకెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలి, ట్రాఫిక్ సిగ్నల్స్, జంక్షన్ వద్ద రక్షణ చర్యలు తీసుకోవడంలో పోలీసులతో బ్యాంక్ లు భాగస్వామ్యం కావాలి అన్నారు. శిక్షణ పొందిన వారిని సెక్యూరిటీ గా నియమించుకోవాలి, బ్యాంక్ సెక్యూరిటీ గారడ్స్ కు సంభందించి ఆయుధాలకు లైసెన్స్ సక్రమంగా ఉండాలి అన్నారు.పోలీసు సిబ్బంది సమాజ రక్షణలో అహర్నిశలు కృషి చేస్తున్నారు అనుకొని సంఘటనల్లో ప్రమాదాల బారిన పడి మరణిస్తున్నారు ఇలాంటి సందర్భాల్లో ఇబ్బంది కలగకుండా ఇన్స్యూరెన్స్ వచ్చేలా పోలీసు సాలరీ అకౌంట్ లకు మంచి స్కీమ్ లు అనుసందానం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి నాగేశ్వరరావు గారు, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ, కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి, డిసిఆర్బి డిఎస్పి. మట్టయ్య, కోదాడ రూరల్ సిఐ. రజిత రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు, డి సిఆర్బి.ఇన్స్పెక్టర్ హరిబాబు, సైబర్ సెక్యూరిటీ సెల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, పోలీసు సిబ్బంది, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.




## కొరటికల్ గ్రామంలో బడిబాట కార్యక్రమం



**ఆత్మకూర్(ఎం), ఏప్రిల్ 24 (మనం న్యూస్):** కొరటికల్ గ్రామములో బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామములోని మహిళా సంఘ బంధం అధ్యక్షురాళ్ళతో నిర్వహించిన సమావేశంలో జడ్.పి.హెచ్.ఎస్ కొరటికల్ ప్రధానోపాధ్యాయులు వెంకన్న పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం కల్పించిన డిజిటల్ టీవీలు, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ విద్యను వినియోగించుకోవాలని తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు. ఒత్తిడి లేని విద్య, సామాజిక విలువల తోకూడిన బోధన, ఆరోగ్యకరమైన విశాలమైన తరగతి గదులు, మైదానం ఉన్న ప్రభుత్వ బడిలో ప్రభుత్వము కల్పించే వివిధ ప్రయోజనాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం ఫక్కిరయ్య , మండల సంఘా బంధం అధ్యక్షురాలు మొలుగురి లక్ష్మి, ఉపాధ్యాయులు స్వామి, రవి, వరప్రసాద్, శ్రీనివాస చారి, అనురాధ, వెంకటేశం, నామాల రాజు వెలుగు వెంకన్నలు పాల్గొన్నారు.

## రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొని రావాలి



**మొదటిపేజీ తరువాయి...**

జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం లోని పి ఎ సి ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు పరిశీలించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఈ సెంటర్ ద్వారా 1680 క్వింటాల ధాన్యం ను మిల్లులకి ఎగుమతి చేశామని పేర్కొన్నారు.భద్రయ్య అనే రైతుకి చెందిన ధాన్యం పరిశీలించి రైతులు తాలు లేకుండా తుర్పాలా పోపించి శుభ్రం చేపించి,తేమ శాతం 17 ఉండేలా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకి తీసుకొని రావాలని అన్నారు.కొనుగోలు కేంద్రాలకి ముందుగా వచ్చిన ధాన్యం ప్రకారం సీరియల్ నెంబర్ లు ఇవాలని తేమ శాతం 17 రాగానే కాంటా వేసి ధాన్యం మిల్లులకి తరలించాలని సూచించారు. తదుపరి నాగారం లోని వాసవి, వసుధ రైస్ మిల్లులను తనిఖీ చేశారు. మిల్లర్లు ధాన్యం వెంటనే దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బ్రహ్మయ్య, సెంటర్ ఇంచార్జి శ్రీను, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భగవాన్ సత్య సాయిబాబా సేవలు చిరస్మరణీయం

- **ఆధ్యాత్మికవేత్త సోమ సీతారాములు**





**భువనగిరి, ఏప్రిల్ 24(మనం న్యూస్):** సామాన్య కుటుంబంలో పుట్టిన సత్య సాయిబాబా, విద్యా, వైద్యం, సామాజిక సేవలను ప్రపంచ వ్యాప్తంగా పరిచయం చేసారని, ఆయన సేవలు చిరస్మరణీయమని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త సోమ సీతారాములు అన్నారు. గురువారం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 14 వ వర్ధంతి (ఆరాధన ) సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి, ఆరాధన మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ కరువు ప్రాంతమైన అనంతపురం జిల్లాలోని పుట్టపర్తిలో నూరు సంవత్సరాల క్రితం జన్మించిన సాయిబాబా, ప్రపంచ వ్యాప్తంగా 166 దేశాల్లో పదివేల సంస్థల ద్వారా తన సేవలు కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. సత్య సాయిబాబా ఆచరించిన ప్రేమ, శాంతి, స్నేహం ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆయన కోరారు. న్యూయార్క్ నగరంలో ఈ సంవత్సరం భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలు జరుగుతున్నాయని ఆయన తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో వేసవిలో ప్రయాణికుల, ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రతి సంవత్సరం చలివేంద్రాలు ఏర్పాటు చేసి సేవలందిస్తున్న భువనగిరి సేవా సమితి సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయిబాబా సేవా సమితి సభ్యులు రాచమల్ల వినోద్ కుమార్, పసుపునూరి నాగభూషణం, సోమ కృష్ణమూర్తి, పెంట బాలరాజు, కట్కం వెంకటేశం, కరుణాకర్ , సాయికృష్ణ, మహిళా సభ్యులు సోమ సరస్వతి, పసుపునూరి వాణి, చెన్న ప్రమీల, శోభ, పసుపునూరి మౌనిక, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి కే హెచ్ ఆర్ ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**ఆత్మకూర్(ఎం), ఏప్రిల్ 24 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (యం) మండలం కొరటికల్ గ్రామంలో కోల ఉప్పలయ్య తల్లి కోల లక్ష్మమ్మ అనారోగ్య కారణంగా మరణించారు. వారి కుటుంబాన్ని గ్రామ తాజా మాజీ సర్పంచ్ కోల సత్తయ్య గౌడ్ పరామర్శించి కే హెచ్ ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆరెఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరీదీప్ రెడ్డి సహకారంతో 5000వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నరకుడు బిందెల సైదులు, మాజీ సర్పంచ్ పెండెం పురుషోత్తం, సెక్రటరీ జనరల్ చుంచు శ్రీనివాస్, బీఆరెస్వి మండల అధ్యక్షులు చుంచు నాగరాజు, మండల కార్యదర్శి సోలిపురం రాంరెడ్డి, కొరటికల్ పాల ఉత్పత్తి దారుల సంఘం చైర్మన్ చుంచు మల్లయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు చుంచు చంద్రయ్య, కట్టెకోల చిన యాదయ్య, సయ్యద్ బిక్కు, మహేశ్వరం మధుసూదన్, శ్రీరాముల క్రిష్ణహరి, కట్టేకోల ఇస్తారి, బెజ్జరబోయిన లక్ష్మణ్, కుమ్మరికుంట్ల యాదగిరి, జోగు నరేష్ , నరుకుడుబిందెల అంజయ్య, చుంచు నర్సయ్య, రంగు మల్లయ్య,చుంచు రాజయ్య, బొంత విగ్నేష్, కోల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



## జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ కి సీసీ కెమెరా బహుకరణ



**చిలుకూరు, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** చిలుకూరు మండల పరిధిలోని ఆచార్యుల గూడెం గ్రామంలో 20 వేల రూపాయల ఖర్చుతో సోలార్ సిసి కెమెరాను కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మహిళారి శెట్టి రాంబాబు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఈ స్కూల్లో ఫర్నిచర్ ధ్వంసం చేయడం అసాంఘిక కార్యకలాపాలు జరుగుతుండడంతో ప్రధానోపాధ్యాయులు మా దృష్టికి తీసుకువచ్చారని అందుకు అనుగుణంగా నే స్కూల్లో ఇలాంటివి జరగకుండా ఉండడానికి సిసి కెమెరా ముఖ్యమని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ తరపున లక్ష రూపాయలతో గ్రామంలో కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రావు, ఉపాధ్యాయులు కీత అశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ నర్సిరెడ్డి మైలారి శెట్టి చిన్నఎల్లమందయ్య ,ముసి శ్రీనివాస్, బొడ్డుపల్లి బ్రిక్షం ,తదితరులు పాల్గొన్నారు.

# వెలిశాలలో పోలీసు ప్రజా భరోసా




- ఎస్పీ కె. నరసింహా

**తిరుమలగిరి ఏప్రిల్ 24 మనం న్యూస్:** తిరుమలగిరి పోలీస్ స్టేషన్ పరిధి వెలిశాల గ్రామంలో బుధవారం రాత్రి పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి కె.నరసింహ మాట్లాడుతూ చట్టాల అమలు, నేరాల నివారణ, చట్టపరిధిలో సమస్యల పరిష్కారము, చట్టానికి లోబడి పౌరులు నడుచుకోవాల్సిన విధానము, శిక్షలు అమలు, సామాజిక అంశాలు, మూడనమ్మకాలు, రోడ్డు భద్రత, సైబర్ మోసాల నివారణ, ప్రజా భద్రత, శాంతిభద్రత రక్షణ, నేరాల నివారణలో ప్రజలు పోలీసు ల భాగస్వామ్యం అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసులు ఉన్నది ప్రజల భద్రత కోసమే, పోలీసు తనిఖీలు నిర్వహించడం ప్రజల రక్షణ కోసమే అని ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరిస్తూ పోలీసు సూచనలు పాటించాలని చట్టానికి లోబడి నడుచుకోవాలని అన్నారు. సమస్యాత్మక వ్యక్తులు, అలవాటుగా నేరాలకు పాల్పడే వ్యక్తులు, గొడవలు తగాదాలు సృష్టించేవారు ఇలాంటి వారిలో చట్ట పరిధిలోకి తెచ్చి మార్పు తేవడం, తద్వారా ప్రశాంతమైన సమాజ నిర్మాణం పోలీసుల లక్ష్యం. అన్నారు. జిల్లాలో పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం అన్నారు. దీనిలో భాగంగానే వెలిశాల గ్రామ ప్రజల ముందుకు వచ్చి మాట్లాడుతున్నామని తెలిపారు. గ్రామంలో వర్గ పోరు, తగాదాలు ఉంటే గ్రామం అభివృద్ధి చెందదని అందరూ కలిసిమెలిసి ఉండి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుకోవాలని భవిష్యత్తులో మన పిల్లలకు మనం ఇచ్చే అతి ముఖ్యమైన ఆస్తి ప్రశాంత వాతావరణం కలిగిన సమాజమే అని ఎస్పీ చెప్పారు. నేరాలకు పాల్పడితే నేర తీవ్రతను బట్టి శిక్షలు అమలు చేస్తారని పోలీసు దర్యాప్తు వేగవంతంగా జరుగుతుందని, శిక్షలు త్వరగా అమలయేలా పోలీసు పని చేస్తుంది అన్నారు. నేరాలకు పాల్పడితే ఏనాటికైనా శిక్ష తప్పదు అని హెచ్చరించారు. నరసింహుల గూడెంలో రాజకీయ కక్షతో జరిగిన హత్యకు సంబంధించి ఆరుగురికి జీవిత ఖైదు శిక్ష పడింది, మిర్యాలగూడ పట్టణంలో పరువు హత్య జరిగిందని, దీనిలో ఆరుగురికి జీవిత ఖైదీ శిక్ష పడిందని, మూఢనమ్మకాలకు పోయి కూతురిని బలిచ్చిన తల్లికి ఏకంగా ఉరిశిక్ష పడినదని గుర్తు చెప్పారు. చిలుకూరు మండల పరిధిలో అక్రమ సంబంధం నేపథ్యంలో జరిగిన హత్యకు సంబంధించి ఇద్దరు యువకులకు, ఒక మహిళకు జీవిత ఖైదు శిక్ష పడిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆర్థిక క్రమశిక్షణ కలిగి ఉండాలని, వృదా ఖర్చులకు పోవద్దని, బెట్టింగ్ లాంటివాటికి పాల్పడి అప్పుల పాలు కావద్దని, యువత కేసుల్లో చిక్కుకోవద్దని, ఎన్నికల సమయంలో యువత జాగ్రత్తగా ఉండాలన్నారు, పల్లెల్లో ప్రశాంత వాతావరణం ఉండాలని అన్నారు. ప్రజలు ఎండా, వాన, రాత్రి, పగలు అనక కష్టం చేసి సంపాదించుకున్న డబ్బులను ప్రజల అత్యాశను ఆసరగా చేసుకొని సైబర్ మోసగాళ్లు సైబర్ నేరాలు చేస్తూ ప్రజలను ఆర్థిక నష్టాలకు గురి చేస్తున్నారు, అత్యాశకు పోయి అపరిచితులు అడిగే వ్యక్తిగత వివరాలను బ్యాంకు ఖాతా, వివరాలను ఆధార్ వివరాలను ఇవ్వవద్దన్నారు. సిబిడి సిబిఐ లాంటి దర్యాప్తు సంస్థల పేర్లు చెబుతూ బ్లాక్మెయిల్ చేసి డబ్బులు అడుగుతారని డిజిటల్ అరెస్ట్ చేస్తామని బెదిరిస్తారని, ఇలాంటివి నమ్మవద్దని డిజిటల్ అనేది అబద్ధం అని అన్నారు. రోడ్డు ప్రయాణ సమయంలో వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకుంటేనే ప్రయాణం సురక్షితంగా ఉంటుందని తెలిపారు. సాంకేతికత అభివృద్ధి చెందినదని, మూఢనమ్మకాలను నమ్మవద్దన్నారు. గ్రామంలో యువత ఆదర్శంగా ఉండాలని వ్యసనాలకు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, మన గ్రామంలోకి రానివద్దని డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. గంజాయి లాంటి మాదకద్రవ్యాలు ఎవరైనా సేవించినట్లయితే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని వారిలో మార్పు తేవాలని సూచించారు. అనుమానిత వ్యక్తులు కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని వారు అడ్రస్సులు అడుగుతూ ఏమార్చి మహిళలపై ఉన్న బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లే అవకాశం ఉన్నదని, మహిళలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కోరారు.సామాజిక అంశాలు రోడ్డు భద్రత సైబర్ నేరాలు మహిళల రక్షణ చట్టాల అమలు మొదలగు అంశాల గురించి పోలీసు కళాబృందం వారు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట డిఎస్పీ పార్థసారధి, సిఐ రఘువీర్ రెడ్డి స్థానిక ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బంది గ్రామ పెద్దలు యువత పౌరులు పాల్గొన్నారు.

# భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం



**జాజిరెడ్డిగూడెం, ఏప్రిల్ 24( మనం న్యూస్):** భూ భారతి చట్టం 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. అర్వపల్లి మండల కేంద్రంలోని శ్రీరామ ఫంక్షన్ హాల్ నందు భూ భారతి చట్టం 2025 పై అవగాహన సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రజలకు చట్టంపై అవగాహన తెచ్చేందుకు ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందల సామేలు, జిల్లా కలెక్టర్లు మాట్లాడుతూ భూ భారతి చట్టం ద్వారా అధికార వికేంద్రీకరణ జరుగుతుందని సమస్యలను బట్టి తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో పరిష్కరించవచ్చు అన్నారు. గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారిని ప్రభుత్వం త్వరలో నియమిస్తుందని చెప్పారు. 2014 జూన్ 2 కి ముందు సాదా కాగితం, స్టాంప్ పేపర్ పై కొనుగోలు చేసి 12 సంవత్సరాలు సాగులో ఉన్నవారు దరఖాస్తు చేసుకున్న సాధా బై నామ దరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టాదార్ పాస్ బుక్ నందు అప్డేట్ చేస్తామని తెలిపారు. వారసత్వం/ పౌతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికీ గ్రామపంచాయతీలో నోటీసులు ఇచ్చి వారం రోజులు గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చన్నారు .అలాగే పౌతి అమలు అయినా తర్వాత కూడా మార్పులకు అప్పీల్ చేసుకోవచ్చని చెప్పారు గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి ప్రతి రైతుకి వన్( బి ) అందజేస్తామని ఏవైనా తప్పులు ఉంటే సరిచేస్తామని తెలిపారు. విస్తీర్ణంలో మార్పులు, మిస్సింగ్ సర్వే నెంబర్, సవరణలు లాంటి సమస్యకి మీసేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి ఆధార్ ఉన్నట్లుగా ప్రతి భూమికి భూధార్ అనే యూని చేయనున్నట్లు తెలిపారు. చట్టాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు, తహసీల్దార్ జె. శ్రీనివాసులు, పి ఎస్ ఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్ రెడ్డి, గుడిపల్లి మధుకర్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు

**మొదటి పేజీ తరువాయి**

తెలంగాణ వైద్య విధాన మండలి సభ్యులు అదేవిధంగా జిల్లా ఐఎంఏ సభ్యులతో కలిసి గురువారం పట్టణంలోని హలో ఆస్పత్రులను స్కానింగ్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సాయి గణేష్ శ్రీకృష్ణ శ్రీ సూర్య వైద్యశాలలతో పాటు యాపిల్ స్కానింగ్ సెంటర్ ను సభ్యులు ఆసుపత్రుల నిర్వహణకు సంబంధించి నిబంధనలకు అనుగుణంగా పలు పత్రాలను పరిశీలించారు. అదేవిధంగా స్థానిక యాపిల్ స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేయగా. నిబంధనలకు విరుద్ధంగా స్కానింగ్ సెంటర్ నిర్వహణ చేసినట్టు తేలిందని వీటికి సంబంధించిన పూర్తిస్థాయి నివేదికను తయారుచేసి చర్యలు తీసుకుంటామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.



**జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత**

నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సూర్యాపేట జిల్లా ఐఎంఏ తెలంగాణ వైద్య విధాన మండలి పక్షాన గురువారం జిల్లా సమీకృత కార్యాలయంలో కలెక్టర్ తేజస్ నందు లాల్ పవన్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మీడియాతో మాట్లాడుతూ... నకిలీ వైద్యులు స్కానింగ్ సెంటర్లు ఆసుపత్రుల నిర్వాణపై జిల్లా కలెక్టర్ కి వివరించడం జరిగిందని దీనికి స్పందించిన కలెక్టర్ సంబంధిత జిల్లావైద్య శాఖ అధికారులతో పూర్తిస్థాయి విచారణ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారని సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వైద్య మండలి సభ్యులు నరేష్ అరుంధతి, రాజీవ్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు సీనియర్ డాక్టర్లు గంట దయాకర్ రెడ్డి, ఊర రామ్మూర్తి,యాదవ్, ఆనంద్ దాండికే,ఆనందరావు, రమేష్ నాయక్ తదితరులున్నారు.

# చిలుకూరు మండలంలో 28న భూభారతి చట్టంపై అవగాహన సదస్సు



- సమీక్ష నిర్వహిస్తున్న తహసీల్దార్ ధృవకుమార్

**చిలుకూరు, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** చిలుకూరు మండలంలో ఈ నెల 28వ తేదీన సోమవారం భూభారతిచట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా తహసీల్దార్ ధృవకుమార్ అన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బందితో భూ భారతి కార్యక్రమం నిర్వాహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ చిలుకూరు వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంకు కలెక్టర్ హజరవుతున్నట్లుగా తెలిపారు. రైతులు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని భూ భారతిపై నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కరుణ శ్రీ, ఆర్ఐలు మంత్రిప్రగడ సీతారామచంద్రరావు, శ్వేత, సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



**భువనగిరి ప్రతినిధి, ఏప్రిల్ 24 (మనం న్యూస్):** ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరగాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అన్నారు.గురువారం మోత్కూరు మండల కేంద్రంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. భూభారతి అవగాహన సదస్సులో ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ ప్రతి రైతుకు ఇక పై భూ సమస్య ఉండదని, రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ప్రవేశ పెట్టిందని (ఆర్ ఓ ఆర్ చట్టం తో) భూ సమస్య పరిష్కారం అవుతుందని,ధరణిలో పరిష్కారం కానీ సమస్యలన్నీ భూభారతిలో అప్పీలు వ్యవస్థ ఉన్నందున పరిష్కారం అవుతాయన్నారు. భూ రక్షణ కొరకు ప్రభుత్వం సర్వే నెంబర్ తో పాటు హద్దులతో మ్యాప్ ను రూపొందించి పాస్ బుక్ లో ఉంచుతామన్నారు. భూ కబ్జాలు, ఆక్రమణలు ఇక పై జరగవని, భూమికి మరింత భద్రత లభించనున్నదన్నారు. భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, చట్టం అమలు పరిచేందుకు తహసీల్దార్ లు రెవెన్యూ సిబ్బందితో గ్రామాలకు వస్తారని, దరఖాస్తు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని, నేరుగా కోర్ట్ కు మాత్రమే వెళ్ళవలసి వచ్చేదన్నారు. ఇప్పుడు భూభారతి చట్టం ద్వారా అప్పీల్ వ్యవస్థ ఉండడం ద్వారా సమస్యలు పరిష్కార మవుతాయని, భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని, రెవెన్యూ శాఖ సిబ్బంది గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారని, లేని పక్షంలో ఆర్డీఓ కు అప్పీల్ చేసుకోవచ్చునని, అప్పటికీ పరిష్కారం కాకపోతే కలెక్టర్ ను కలవాల్సి ఉంటుందన్నారు. సమస్య జటిలం అయితే ఆపై ట్రిబ్యునల్ పరిష్కరిస్తుందన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా, సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని,భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు. భూ సమస్యలు ఇకపై ఉండవన్నారు. అనంతరం పోచంపల్లి మండల కేంద్రంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు భూభారతి అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి ఆర్డీఓలు కృష్ణ రెడ్డి, శేఖర్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దుశ్చర్యను తిప్పి కొట్టాలి



- జర్నలిస్టుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ
- పాకిస్తాన్ ముష్కరులను శిక్షించాలి
- సూర్యాపేట జర్నలిస్టుల ఐక్యవేదిక

**సూర్యాపేట ఏప్రిల్ 24 (మనం ప్రతినిధి):** జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ సూర్యాపేట జిల్లా జర్నలిస్టుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తులతో రైతు బజార్, అంబేద్కర్ విగ్రహం దగ్గర నుంచి వాణిజ్య భవన్ వరకు కోవత్తులతో నిరసన ర్యాలీని చేపట్టారు. అనంతరం పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ పాక్ కవింపు చర్యలకు భారతదేశం భయపడేది లేదని, పాక్ పేరిత ఉగ్రవాద చర్యలకు పాల్పడిన వారిపై తక్షణమే ప్రపంచ దేశాలు స్పందించి పాకిస్తాన్ ను ప్రపంచ పటంలోని కనుమరుగయ్యేవరకు తుది మట్టించాలన్నారు. ఇలాంటి చర్యలు జరిగినప్పుడు దేశం మొత్తం ఏకతాటిపై ఉండాలన్నారు. ముక్తకంఠంతో మనమంత భారతీయులం అనే నినాదంపై ఒకటై ఉండి పాకిస్తాన్ పిరికి చర్యలకు భారతదేశం భయపడదనే సంకేతం ప్రపంచ దేశాలకు ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో టీవీ9 శేఖర్, ఐతబోయిన రాంబాబు గౌడ్, బంటు కృష్ణ, బుక్క రాంబాబు, గుణగంటి సురేష్ గౌడ్, పాల్వాయి జానయ్య, రాపర్తి మహేష్ గౌడ్, శీగ సురేష్ గౌడ్, విజయ్, రామకృష్ణ గౌడ్, ఎరుకల సైదులు గౌడ్, ఉయ్యాల నరసయ్య గౌడ్, దుర్గం బాలు, మదారి బ్రహ్మచారి, దోసపాటి అజయ్ గౌడ్ ,మామిడి శ్రావణ్, (బాచి) పుట్ట రాంబాబు, పడిశిరి వెంకట్, జహీర్, రామచంద్ర రాజు, మల్లికార్జున్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన

**వలిగొండ, ఏప్రిల్ 24 (మనం న్యూస్):**జమ్మూకాశ్మీర్లో ఉగ్రవాదులు జరిపిన దాడిని ఖండిస్తూ సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మండల కేంద్రంలో చిట్యాల భువనగిరి ప్రధాన రహదారి ప్రక్కన కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిరి పంగి స్వామి మాట్లాడుతూ దాడికి పాల్పడిన ఉగ్రవాదం గుర్తించి కఠినంగా శిక్షించాలని తెలిపారు. మతోన్మాదాన్ని కేంద్ర ప్రభుత్వం అరికట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గర్దాసు నరసింహ, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, కాలుకూరి రామచందర్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి జ్ఞానబోయిన యాదగిరి, కొండూరు సత్తయ్య, వేముల లక్ష్మయ్య, శీలం ఇందిర, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.




# మార్కెట్ అభివృద్ధితోపాటు రైతుల అభివృద్ధికి కృషి

- హుజూర్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ దేశ్ ముఖ్ రాధిక అరుణ్ కుమార్



**హుజూర్ నగర్, ఏప్రిల్ 24,(మనం న్యూస్):** రైతుల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తానని వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ దేశ్ ముఖ్ రాధిక అరుణ్ కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ గా పదవీ బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు, మంత్రి ఉత్తమ్ సహకారంతో వ్యవసాయ మార్కెట్ ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు.ప్రజా ప్రభుత్వంలో రైతులకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. నూతన పాలకవర్గం సహకారంతో రైతులకు న్యాయం చేస్తామన్నారు. అనంతరం మార్కెట్ కమిటీ చైర్మన్ గా దేశ్ ముఖ్ రాధిక అరుణ్ కుమార్, బాధ్యతలు స్వీకరించడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యవసాయశాఖ అధికారులు,పలువురు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చెర్మన్ ఆదూరి స్రవంతి కిషోర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్ రావు, తదితరులు,పాల్గొన్నారు.



# భూ సమస్యలకు పరిష్కారం భూ భారతి చట్టం

- పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం,జిల్లా కలెక్టర్ హనుమంత్ రావు

**భూదాన్ పోచంపల్లి,ఏప్రిల్ 24 (మనం న్యూస్):** రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన భూ భారతి చట్టం తో పరిష్కారం దొరుకుతుంది అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జనవరి 4 న భూభారతి చట్టం తీసుకురావడం జరిగిందని, ఏప్రిల్ 14 న అంబేద్కర్ జయంతి సందర్భంగా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టం తీసుకురావడంతో తెలంగాణ రాష్ట్రంలో భూ సమస్యలు మరింత పెరిగాయన్నారు. ప్రతిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ధరణి చట్టాన్ని బంగాళాఖాతంలో వేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. భూ భారతి చట్టం వల్ల ప్రతి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు. 18 రాష్ట్రాల్లో భూ సమస్యలకు పరిష్కరించే చట్టాలన్నిటిని పరిశీలించి తెలంగాణ రాష్ట్రంలో భూ భారతి చట్టాన్ని అమలులోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. భూభారతి చట్టం ప్రతి ఒక్కరికి చాలా ఉపయోగపడుతుందని భూ సమస్యలన్నిటికీ పరిష్కారం చూపే విధంగా ఉంటుందని భూభారతి చట్టాన్ని కొనియాడారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో ప్రతి సమస్యకు పరిష్కారం చూపే విధంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుతు ప్రజల ఆదరణ పొందుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు, 200 యూనిట్ల ఉచిత కరెంటు, రాజీవ్ యువ వికాసం కింద యువతకు ఉపాధి, సన్న బియ్యం, మహిళలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి మంచి పాలన అందించే విధంగా ఈ ప్రభుత్వంకృషి చేస్తుందని అన్నారు. భూభారతి చట్టం పైలెట్ ప్రాజెక్టుగా భువనగిరి నియోజకవర్గం లోని పోచంపల్లి మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా 67 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను మరియు 25 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన అందజేశారు. అనంతరము మండల పరిధిలోని ఇంద్రియాల గ్రామంలో తెల్లరేషన్ కార్డు లబ్దిదారులు మొగిలిపాక పుష్ప వారి కుమారుడు అనిల్ ఇంట్లో ఆయన సన్న బియ్యం అన్నంతో సహపంక్తి బోజనం చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, స్పెషల్ ఆఫీసర్ రమణి , మండల వ్యవసాయ అధికారి శైలజ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, ఇంచార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు తడక వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, డిసిసి వైస్ ప్రెసిడెంట్ కళ్లెం రాఘవరెడ్డి, జిల్లా నాయకులు సామ మధుసూదన్ రెడ్డి , కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మద్ది అంజిరెడ్డి, కుక్క దానయ్య, సుర్వి వెంకటేశం, మర్రి రాజిరెడ్డి, ఎమ్మార్పై వెంకట్ రెడ్డి, పోచంపల్లి బ్యాంకు చైర్మన్ తడక రమేష్, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, కాసుల అంజయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి గునిగంటి వెంకటేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి చేరాల సుధీర్ కుమార్, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, గోరంటి శ్రీనివాస్ రెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి, ఏర్పుల శ్రీనివాస్, కుక్క కుమార్, అరుణ్, చేరాల మహేందర్, మహేష్ మరియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# భూ భారతి తో భూ సమస్యల పరిష్కారం

- భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం భూభారతి చట్టం
- ప్రతి మనిషికి ఆధార్ సంఖ్య లాగానే ప్రతి భూమికి భూధార్ సంఖ్య
- కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్
- ధరణితో దరిద్రం పోయింది ఎమ్మెల్యే







**తుంగతుర్తి,ఏప్రిల్ 24,( మన న్యూస్):** భూ భారతి చట్టం 2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు భూ భారతి చట్టం 2025 పై అవగాహన సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రజలకు చట్టంపై అవగాహన తెచ్చేందుకు ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా అధికార వికేంద్రీకరణ జరుగుతుందని సమస్యలను బట్టి తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలో పరిష్కరించవచ్చు అన్నారు. గ్రామ స్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు గ్రామ పరిపాలన అధికారిని ప్రభుత్వం త్వరలో నియమిస్తుందని చెప్పారు. 2014 జూన్ 2 కి ముందు సాదా కాగితం, స్టాంప్ పేపర్ పై కొనుగోలు చేసి 12 సంవత్సరాలు సాగులో ఉన్నవారు దరఖాస్తు చేసుకున్న సాధా బై నామ దరఖాస్తులు పరిశీలించి వాటిని పట్టాదార్ పాస్ బుక్ నందు అప్డేట్ చేస్తామని తెలిపారు. వారసత్వం/ పౌతి అమలు చేసేటప్పుడు కుటుంబ సభ్యులందరికీ గ్రామపంచాయతీలో నోటీసులు ఇచ్చి వారం రోజులు గడువు ఇస్తామని ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చనన్నారు .అలాగే పౌతి అమలు అయినా తర్వాత కూడా మార్పులకు అప్పీల్ చేసుకోవచ్చని చెప్పారు గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణలో భాగంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి ప్రతి రైతుకి వన్( బి ) అందజేస్తామని ఏవైనా తప్పులు ఉంటే సరిచేస్తామని తెలిపారు. విస్తీర్ణంలో మార్పులు, మిస్సింగ్ సర్వే నెంబర్, సవరణలు లాంటి సమస్యకి మీసేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి ఆధార్ ఉన్నట్లుగా ప్రతి భూమికి భూధార్ అనే యూనిక్ నెంబర్ ఇచ్చి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూభారతి పోర్టల్ అప్డేట్ చేయనున్నట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రతి భూమి గల రైతుకు లెక్క పక్కాగా ఉంటుందని అన్నారు. భూభారతి చట్టం పై స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ మాట్లాడుతూ చట్టాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిందన్నారు రైతు లేనిదే రాజ్యం లేదని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలఎత్తకుండా భూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి ఆలోచనతో ఈ చట్టం తీసుకొచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రభుత్వం నడుస్తుందని ప్రజలందరూ సంతోషంగా ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి మంచి కార్యక్రమాలు జరగలేదన్నారు. గత ప్రభుత్వం ధరణి పోర్టల్ లో కొల్లగొట్టిన భూములను భూ భారతి చట్టం ద్వారా పేదలకు రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజా పాలనలో పంచుతామని చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెవెన్యూ చట్టాలను తుంగలో తొక్కుతూ వారికి అనుకూలంగా ధరణి పోర్టల్ ను తీసుకు వచ్చిందని మండిపడ్డారు. భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు పరిపూర్ణమైన అవగాహన ఏర్పరచుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం పేదల భూములకు భద్రత కల్పించేలా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భూభారతి చట్టం ప్రారంభించినట్లు తెలిపారు .ధరణి చట్టం నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు స్వార్థం కోసం పేదల భూములను కొల్లగొట్టేందుకు రూపొందించిన చట్టమన్నారు ధరణితో దరిద్రం పోయిందన్నారు. ఈ చట్టంలోని అంశాలు పై గ్రామాలలో విస్తృతంగా చర్చిస్తూ తోటి రైతులకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో వేణు మాధవరావు, తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేషు కుమార్, తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ , ఉప్పుల రాంబాబు, అజయ్ , రైతులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.